గ్రామీణ వ్యవసాయ వాతావరణ సేవా పథకము
భారత వాతావరణ సంస్థ
ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం
లాం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్

# వ్యవసాయ వాతావరణ బులెటిన్

**వాతావరణ సూచన : 31-08-2021**

**చిత్తూర్(ఆంధ్రప్రదేశ్) యొక్క వాతావరణ సూచన - జారీ చేయబడింది :2021-08-31 ( తదుపరి 5 రోజులలో 8:30 IST వరకు చెల్లుతుంది)**

| వాతావరణ కారకం | 2021-09-01 | 2021-09-02 | 2021-09-03 | 2021-09-04 | 2021-09-05 |
|---|---|---|---|---|---|
| వర్షపాతం (మి.మీ.) | 11.0 | 12.0 | 13.0 | 25.0 | 41.0 |
| గరిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 33.7 | 33.8 | 30.7 | 33.3 | 33.0 |
| కనిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 25.0 | 25.2 | 25.5 | 24.7 | 24.7 |
| గాలిలో తేమ శాతం-ఉ (%) | 80 | 79 | 79 | 81 | 75 |
| గాలిలో తేమ శాతం-సా (%) | 50 | 42 | 51 | 59 | 53 |
| గాలి వేగం (కి.మీ./గంటకు) | 8.0 | 9.0 | 9.0 | 10.0 | 12.0 |
| గాలి దిశ (డిగ్రీ) | 240 | 270 | 290 | 290 | 270 |
| మబ్బు ఆవరణ (ఆక్టా) | 6 | 6 | 6 | 6 | 7 |

## వాతావరణ సూచనలు:

రాగల అయిదు రోజులలో ఆకాశం మేఘావృతమై వుండి అక్కడక్కడ తేలికపాటి జల్లులు నుంచి ఒక మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉన్నది. గరిష్ఠ ఉష్ణోగ్రత 30-34 డిగ్రీ సెం.గాను కనిష్ఠ ఉష్ణోగ్రత 24-25 డిగ్రీ సెం.గాను నమోదయ్యే అవకాశం ఉన్నది.

## సాధారణ సలహా:

వేరుశనగ పంటలో పొగాకు లద్దెపురుగు ఎక్కువయ్యి నష్టపరిచే అవకాశం వుంది. నివారణగా థయోడికార్బ్ 1.5 – 2 గ్రా. లీ. నీటికి చొ.న. కలిపి సాయంత్రం వేళల్లో పిచికారి చేసుకోవాలి.

## ఎస్.ఎం.ఎస్. సలహా:

వేరుశనగలో రసం పీల్చు పురుగులు నివారణగా ఇమిడాక్లోప్రిడ్ 0.3 మి.లీ. (లేక) అసిఫేట్ 1.5 గ్రా. / లీ. నీటికి చొ.న కలిపి పిచికారి చేసుకోవాలి.

## పంట ప్రత్యేక సలహా:

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| వరి | ప్రస్తుతం వరి పంటలో ఆకుముడుత మరియు కాండం తొలుచు పురుగు ఆశించే అవకాశం ఉన్నందున నివారణగా కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 2 గ్రా. లీటరు నీటికి చొ.న. కలిపి పంట పై పిచికారి చేసుకోవాలి. |
| వేరుశనగ | • ప్రస్తుత వాతావరణంలో వేరుశనగ పంటలో రసం పీల్చు పురుగులు ఆశించి నష్టపరిచే అవకాశం వుంది. నివారణగా అంతర్వాహిక కీటక నాశినులైన ఇమిడాక్లోప్రిడ్ 0.3 మి.లీ. (లేక) అసిఫేట్ 1.5 గ్రా. /లీ. నీటికి చొ.న కలిపి పిచికారి చేసుకోవాలి. • ప్రస్తుతం తేమ ఉన్నచోట్ల పూత దశలో ఉన్న వేరుశనగ పంటలో అంతరకృషి చేపట్టి ఎకరాకు 200 కిలోల చొ.న. జిప్సం మొక్క వరుసల మధ్య చాళ్లలో వేసుకోవాలి. |

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| మైజ్ | • ప్రస్తుతం జొన్న మరియు మొక్కజొన్నలో కత్తెర పురుగు ఆశించే అవకాశం ఉన్నందున ఫిరమోన్ ఎరలు ఎకరాకు 10 చొప్పున అమర్చుకొని బుట్టకు 10 పురుగులు కనిపించిన వెంటనే నివారణగా • బాల్య దశలో ఉన్న మొక్కలపై మొదటి మరియు రెండవ దశ లార్వాల నివారణగా వేప నూనె 5 మి.లీ./లీ. నీటికి చొప్పున కలిపి పిచికారి చేసుకోవాలి. • మూడవ మరియు నాల్గవ దశ లార్వాల నివారణగా థయోడికార్బ్ 2 గ్రా./ లీ. నీటికి చొప్పున కలిపి పిచికారి చేసుకోవాలి. |
| చెరుకుగడ | • ప్రస్తుతం చెరకు పంటకు పీక పురుగు ఆశించి నష్టపరిచే అవకాశం వుంది. నివారణగా పంటకు దగ్గర దగ్గరగా నీటి తడులివ్వాలి. ఎండోసల్ఫాన్ 2 మి.లీ./ లీటరు నీటికి చొ.న. కలిపి పంట నాటిన 6 మరియు 9 వారాలలో పిచికారి చేసుకోవాలి. |

## ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా:

| ఉద్యానవన విభాగం | ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా |
|---|---|
| టమోటా | • ప్రస్తుత వాతావరణం టమోటలో సూది పురుగు ఆశించడానికి అనుకూలం. నివారణగా స్పైనోసాడ్ 0.3 మీ. లి.(లేక) లార్విన్ 1 గ్రా./ లీ. నీటికి కలిపి పిచికారి చెయ్యాలి. • ప్రస్తుత వాతావరణం టమోటలో ఆకు మాడు తెగులు ఆశించడానికి అనుకూలం. నివారణగా మాంకోజెబ్ 3 గ్రా. (లేక) క్లోరోథలోనిల్ 2 గ్రా. (లేక) ప్రొపికోనజోల్ 1 మి. లీ./ లీ. నీటికి కలిపి 15 రోజుల వ్యవధితో 3 లేక 4 సార్లు పిచికారి చెయ్యాలి. • టమోట పంటలో బాక్టీరియా ఆకుమచ్చ తెగులు (లేక) ఎండు తెగులు ఆశించడానికి అనుకూలం. నివారణగా కాపర్ హైడ్రాక్సైడ్ (కొసైడ్) 2.5-3 గ్రా./లీ. నీటికి చొ.న కలిపి పిచికారి చెయ్యాలి. |